


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 29, మే 2024 | పేజీలు: 04


# మానుకోటకు 14 ఏళ్లు..



## యాదిలోకి అలనాటి చారిత్రాత్మక సన్నివేశం..

నేటి ఫోకస్ న్యూస్
ప్రత్యేక ప్రతినిధి-మే 28:

మలిదశ తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న వేళ.. మానుకోట ఘటన ఓ చారిత్రాత్మక సందర్భం.. తెలంగాణ ఉద్యమ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఆ సంఘటన జరిగి నేటికి 14ఏండ్లు అవుతుందని గుర్తు చేస్తూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ట్వీట్ చేశారు. ఆధిపత్య అహంకారంతో తుపాకులు ఎక్కుపెట్టిన అప్పటి పాలకులకు మానుకోట రాళ్లే సమాధానం చెప్పాయని, తుపాకీ తూటాలకు ధీటుగా తిరగబడ్డాయని, పోలీసుల బుల్లెట్లకు ప్రతిస్పందిస్తూ ఉద్యమకారులు చూపిన తెగువకు సమైక్య పాలకులు వెనుదిరుగక తప్పలేదని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ ఉనికినే ప్రశ్నార్థకంగా మార్చే ప్రయత్నాన్ని మిగతా 2లో..

# అమృత్ పథకం ద్వారా కంటోన్మెంట్‌ను అభివృద్ధి చేస్తాం..

## సీఈఓ మధుకర్ నాయక్‌తో కలిసి వివిధ ప్రాంతాలను పరిశీలించిన రామకృష్ణ

### తొందరలోనే అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణం చేపడతాం..

నేటిఫోకస్ న్యూస్, సికింద్రాబాద్
కంటోన్మెంట్-మే 28:

కేంద్ర ప్రభుత్వ పథకం అమృత్ ద్వారా 100 కోట్ల రూపాయలతో కంటోన్మెంట్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తామని కంటోన్మెంట్ బోర్డు మెంబర్ రామకృష్ణ తెలిపారు. మంగళవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని 2వ వార్డులో గల ఇందిరమ్మ నగర్, బీరప్ప ఆలయం, నాగమ్మ ఆలయం, పెద్ద రోడ్, సిబిఎన్ నగర్, లలో కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్, బోర్డు అధికారులు మరియు సిబ్బందితో కలిసి రామకృష్ణ పర్యటించారు. ఆ కాలనీలలో దీర్ఘ కాలంగా సమస్యగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ .. అండర్ గ్రౌండ్ సమస్యను అతి తొందరలోనే పరిష్కారం చూపించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడతామని అన్నారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో కేంద్ర ప్రభుత్వ పతకమైన అమృత్ పథకం ద్వారా సుమారు వంద కోట్ల నిధులతో 2వ వార్డుతో పాటు కంటోన్మెంట్ ప్రాంతాన్ని మిగతా 2లో..





# మానుకోటకు 14ఏళ్ళు..

(మొదటిపేజీ తరువాయి..)

మానుకోట మట్టి సాక్షిగా ఉద్యమకారులు ఏకమై తిప్పి కొట్టారని, స్వరాష్ట్ర ఆకాంక్షను మరోసారి బలంగా చాటిచెప్పారన్నారు. ఈ క్రమంలో తుపాకీ తూటాలకు వెరవలేదు, లాఠీలకు భయపడలేదని, స్వరాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా ముందుకు కదిలి ఉద్యమానికి ఊపిరిలూ దారని, ఆ చారిత్రక సన్నివేశాలు ఇంకా నా కళ్ళ ముందు కదలాడుతూనే ఉన్నాయని గుర్తు చేసుకున్నారు. చరిత్రపుటల్లోనూ అవి చిరస్థాయిగా నిలిచిపోతాయని, భవిష్యత్ తరాలకు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటుతాయని హరీశ్‌రావు పేర్కొన్నారు.



# అమృత్ పథకం ద్వారా కంటోన్మెంట్‌ను అభివృద్ధి చేస్తాం..

(మొదటిపేజీ తరువాయి..)

అభివృద్ధి చేస్తామని అందుకు తగిన ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సిబ్బంది, బిజెపి నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## రవీందర్ కుటుంబాని అన్ని విధాలుగా ఆదుకోకపోతే

# రిలే నిరాహార దీక్ష చేస్తా..

- విద్యాశాఖ మంత్రి లేని కాంగ్రెస్ ప్రభుత్వం
- రవీందర్ కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్
- వారి కుటుంబంలో ఒకరి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి
- హాస్పిటల్‌లో సరళ దేవిని పరామర్శించిన బోర్గి సంజీవ్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

రవీందర్ కుటుంబాన్ని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని లేనిపక్షంలో, రిలే నిరాహార దీక్ష చేస్తానని, పోలీస్ ఉద్యమకారుడు, తెలంగాణ ఉద్యమకారుల హక్కుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు భోర్గీ సంజీవ్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోనే బొల్లారం ఆసుపత్రిలో గత వారం రోజుల క్రితం చెట్టు మీద పడటంతో రవీందర్ అనే వ్యక్తిపై చెట్టు పడటంతో అక్కడికక్కడే చనిపోయాడని, అతని భార్య సరళాదేవికి తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న, భోర్గీ సంజీవ్ హాస్పిటల్ కు వెళ్లి బాధితురాలిని పరామర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ఉపాధ్యాయులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలుగాని కంటోన్మెంట్ బోర్డు అధికారులు, విద్యాశాఖ అధికారులు గానీ స్థానిక ప్రజాప్రతినిధులు గాని చనిపోయిన వ్యక్తికి ఎక్సిగ్రేషియా ప్రకటించకపోవడం, చికిత్స పొందుతున్న ఆమెకు వైద్యం ఖర్చులు అందించకపోవడం శోచనీయమని మూల్యా సంజీవ్ అవేదన వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ తిరుమలగిరి లో ఉన్న ఓ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సరళదేవి వాళ్ల కుటుంబ సభ్యులను సంజీవ్ పరామర్శించి, న్యాయం జరిగే వరకూ దీక్ష చేపడతానని న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు గడిచిన ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ఇంత సంఘటన జరిగినా కూడా వారిని పరామర్శించకుండా వదిలేశారని వీరు ఏమి ప్రజా సేవ చేస్తారని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా కంటోన్మెంట్ అధికారులు బాధ్యతలు లేకుండా చికిత్స కోసం పైసలు ఇవ్వకుండా చికిత్స పూర్తి కాకుండానే డిశ్చార్జ్ చేశారని అన్నారు. చికిత్స వైద్య నిమిత్తం ఒక నెల రోజులపాటు అయ్యే ఖర్చులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. మృతునికి ఎక్స్‌గ్రేషియా చెల్లించే వరకు అమరవీరుల స్తూపం వద్ద దీక్ష చేపడుతానని ఆయన వెల్లడించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు, అధికారులు స్పందించి వారి కుటుంబానికి న్యాయం చేయాలని వారికీ ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని ఆ కుటుంబం చాలా పేదరికంతో ఉన్నారని వారిని ఆదుకోవాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు డిమాండ్ చేశారు. రవీందర్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు తెలంగాణ ఉద్యమకారుల హక్కుల ఫోరం సంఘం వారికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు షద్రక్, హెచ్ఎం ఆశీర్వాదం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సరళ దేవి కుటుంబ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ 101వ జయంతి

**మాడుగులపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 28:**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు మండల పరిధిలోని తోపుచర్ల గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి జడ రాములు యాదవ్ మాట్లాడుతూ తెలుగు రాజకీయాల్లో ప్రభంజనం సృష్టించిన మహోన్నత వ్యక్తి దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామరావు, ఎన్. టి.ఆర్ అంటే ఓ వ్యక్తి కాదని ఓ శక్తి అని, తెలుగు జాతి ఉన్నంత వరకు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు జాతి ఔన్నత్యాన్ని చాటిచెప్పిన మహానేతకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు షేక్ రసూల్, ముఖ్యఅతిథిగా జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పి.ఎ.సి.ఎస్ చైర్మన్ జడ రాముల యాదవ్, పార్టీ ప్రధాన కార్యదర్శి కట్టా అనంతరెడ్డి, జయరామ చారి, కలమ్మ, అఫ్జల్, మంచికంటి జాన్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.







# ఘనంగా వీరాంజనేయ శివపంచాయతన దేవస్థానం 22వ వార్షికోత్సవ వేడుకలు

- ఘనంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం
- పార్టీలకు అతీతంగా హాజరైన నేతలు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

కంటోన్మెంట్ సాయిబాబా కాలనీ లోని శ్రీ వీరాంజనేయ శివపంచాయతన దేవస్థానం 22వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఆలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జంపన ప్రతాప్ తో పాటు, కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు బానుకా నర్మద మల్లికార్జున్, బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్ తదితరులు హాజరయ్యారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య జరిగిన ఈ కళ్యాణానికి స్థానికంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదాత, ప్రముఖ వ్యాపార వేత్త నాథ్ కుమారుడు సునీల్, రేణుక దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలరాజ్ యాదవ్, అరుణ్ యాదవ్, మాలాద్రి, నందకిషోర్, వెంకటేష్,విఘ్నేష్, సాయిబాబా యాదవ్, కృష్ణ, శేఖర్, నాగభూషణం, గోవర్ధన్, గోపాల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పిఈటి కళాశాల పూర్వ విద్యార్థుల

# ఆత్మీయ సమ్మేళనం

- 30 సంవత్సరాల తర్వాత ఆత్మీయ కలయిక
- మృతి చెందిన తోటి స్నేహితులను గుర్తు చేసుకుని శ్రద్ధాంజలి ఘటించారు
- 3దశబ్దాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు
- ప్రభుత్వ పి.ఈ.టి కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న 1994 బ్యాచ్ విద్యార్థులు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

ప్రభుత్వ పీ.ఈ.టి కళాశాలలో 1994.95 సంవత్సరంలో చదువుకున్నా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీ లో జరిగింది. అలనాడు కలిసి చదువుకున్న విద్యార్థులు 30 సంవత్సరాల తరువాత ఒకచోట కలుసుకున్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలనాడు వారు నేర్చుక్కున క్రీడా నైపుణాల పైన వారు చేసిన చిలిపి చేష్టలు గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆరోగ్య కారణాలతో మృతి చెందిన తోటి స్నేహితులను గుర్తు చేసుకుని వారికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కాలేజీ ఆవరణలో తిరుగుతూ సెల్ఫీలు దిగుతూ సెల్ఫోన్ లో బంధిస్తూ సాయంత్రం వరకు సందడిగా గడిపారు. పూర్వ విద్యార్థుల కార్యక్రమంలో అర్చన, శ్రీధర్, సంధ్య, తబిత, ప్రమీల, బిక్షపతి, సుధీర్, ఆదర్శ్, నరేందర్, సింహాద్రి నాయుడు, శ్రీనివాస్, నాగేశ్వరరావు, నాగేశ్వరరావు, నరసింహారెడ్డి, చంద్రశేఖర్, జగన్ పాల్గొన్నారు.







## ఘనంగా టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు

# 101వ జయంతి

**మిర్యాలగూడ, (నేటి ఫోకస్న్యూస్)-మే 28:**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వ విఖ్యాతా నట సర్వ బౌమ నందమూరి తారక రామారావు 101వ జయంతి పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఎవరు పెట్టలేదు, ప్రజా హిత పథకాలు ఎన్టీఆర్ తో నే ఏ పార్టీ లైన ఆచరించాయి. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు నసీరోద్దీన్ బాబా, పార్లమెంట్ ఉపాధ్యక్షులు మాన్య నాయక్, మండల పార్టీ కన్వీనర్ చిలకల వెంకన్న, రాష్ట్ర దళిత విభాగం ప్రతినిధి నూకపంగు కాశయ్య, రాష్ట్ర టి.యన్.యస్.యఫ్ ఉపాధ్యక్షులు మచ్చా సైదులు, రాష్ట్ర టి.యన్.టి.యు.సి ప్రచార కార్యదర్శి ఉప్పలపాటి గోపాల కృష్ణ, రాష్ట్ర బీ.సీ సెల్ కార్యదర్శి గంధం శ్రీనివాస్, రాష్ట్ర వాణిజ్య సెల్ ఉపాధ్యక్షులు ఏచూరి అనంత రాములు, పార్లమెంట్ బీ.సీ సెల్ అధ్యక్షులు చవల వెంకటేశ్వర్లు, పార్లమెంట్ సోషల్ మీడియా అధ్యక్షులు రావిరాల నాగేందర్, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు బొంగరాల మట్టయ్య, మండల నాయకులు పోట్ల శంకర్రావు, గర్దాస్ ప్రభాకర్, దాసోజు కాంత చారీ, టి.యన్.టి.యు.సి నాయకులు పొనుగోటి వెంకటేశ్వరరావు, కనకయ్య, చెన్నయ్య, బొల్లెద్దు నవీన్, అనుముల సైదులు, పోల్లేపల్లి గోపయ్య, అభిమానులు పాల్గొన్నారు.



# సఫాయి కార్మికులపై ప్రభుత్వానికి ఎందుకీ వివక్ష?

- ఆదుకోవాలని వేడుకోలు
- ఆరు నుంచి పది నెలలుగా జీతాలు లేవు మేమెట్లా బతికేది మాపై ప్రభుత్వం ఎందుకు కక్షగట్టింది



**మాదుగులపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 28:**

అందరి ఉద్యోగులకు ఇచ్చినట్టు మాకు కూడా నెల నెలా జీతాలు ఇచ్చి ఆదుకోవాలని గ్రామాల్లో పనిచేస్తున్న పంచాయతీ సఫాయి కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూరీడు పొడవక ముందే ఇంటింటా తిరుగుతూ చెత్తబండి వచ్చిందమ్మాశొ%తడి పొడి చెత్త వేరుచేసి ఇవ్వండమ్మా అంటూ గ్రామంలో తిరుగుతూ ఊరును శుభ్రం చేస్తున్న సఫాయి కార్మికుల బాధలు వర్ణణాతీరం. పొద్దంతా కూలి పనిచేసి వచ్చిన డబ్బులతో పూట గడుపుకొనే ఈ రోజుల్లో ఆరు నెలలుగా వారికి జీతాలు అందడం లేదు. మాడుగులపల్లి మండలంలో సుమారు 80 మందికి పైగా సఫాయి కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి గత అర్నెల్ల నుంచి జీతాలు రావడం లేదు. కొన్ని గ్రామ పంచాయతీల్లో వారి బాధలు చూడలేక కార్యదర్శులు బయట అప్పుతెచ్చి రెండు, మూడు నెలల జీతాలు ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకుంటున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీలను నడపడం మునుపెన్నడూ లేనంత భారంగా మారిందని, పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేస్తే బాగుండేదని కార్యదర్శులు అంటున్నారు. రోజూ శుభ్రం చేసి, ఊరిలోని చెత్తను తొలిగిస్తున్న తమకు జీతాలు చెల్లించాలని సఫాయి కార్మికులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎం.పీ.డీ.వో తిరుమల స్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొండేటి నర్సయ్య, యాదమ్మ, జానయ్య, అంజయ్య, శ్రీను, రాజశేఖర్ రెడ్డి, సైదులు, తదితర సఫాయి కార్మికులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం

- దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వెల్లడి

**నేటి ఫోకస్ న్యూస్, ఖమ్మం-మే28:**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. ఇప్పటివరకు జరిగిన నాలుగు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే గెలిచారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని గ్రాడ్యుయేట్స్ తిరస్కరించారని వెల్లడించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలవబోతున్నారని స్పష్టం చేశారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పార్టీ నాయకులతో కలిసి ఆయన ఖమ్మంలో మీడియాతో మాట్లాడారు. రాకేశ్ రెడ్డికి మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మోసకారి అని ప్రజలకు తెలిసిపోయిందన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ పట్ల బాధ్యత, అవగాహన లేని సీఎం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. తెలంగాణ చిహ్నం మారిస్తే ప్రజల బతుకులు మారవని ఆగ్రహం వ్యక్తంచేశారు. గొలుసుకట్టు చెరువులకు రూపకల్పన చేసిందే కాకతీయ రాజులన్నారు. తెలంగాణ అభివృద్ధికి గోల్కొండ నవాబులు చేసిన కృషిని మరువొద్దని సూచించారు. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేసే దమ్ము ఎవరికీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నంత వరకు కేసీఆర్ పేరు నిలిచి ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిందే కేసీఆరేనని చెప్పారు.



# పత్తి విత్తనాల కోసం రైతుల ఆందోళన

## పోలీసుల ఆశ్వర్యంలో పంపిణీ..

**నేటి ఫోకస్ న్యూస్, ఆదిలాబాద్-మే28:**

విత్తనాల కోసం రైతన్నలు అష్టకష్టాలు పడుతున్నారు. ఉదయం నుంచే ఫర్టిలైజర్ షాపుల మందు క్యూలైన్లలో వేచిఉంటున్నారు. అయినా విత్తనాలు దొరక్కపోవడంతో ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. డిమాండ్ మేర విత్తనాలు సరఫరా చేయడం లేదని, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అదిలాబాద్ జిల్లాలో పత్తి విత్తనాల కొరత రైతులును వేధిస్తుంది. రాశి-2 పత్తి విత్తనాల కోసం రైతులు వారం రోజులుగా పడి గాపులు కాస్తున్నారు. మంగళవారం విత్తనాలు రావడంతో రైతులు విత్తన దుకాణాల వద్ద బారులు తీరారు. ఉదయం 7 గంటల నుంచి ఆదిలాబాద్‌లోని దుకాణాల ముందు క్యూ కట్టారు. రైతులు విత్తనాల కోసం అధిక సంఖ్యలో తరలి రావడంతో పోలీసులు పంపిణీ కేంద్రాలకు చేరుకొని విత్తనాల పంపిణీ పరిశీలిస్తున్నారు. పోలీసు బందోబస్తు మధ్య వ్యాపారులు రైతులకు విత్తనాల పంపిణీ చేస్తున్నారు. ఒక్కో రైతుకు రెండు ప్యాకెట్లు మాత్రమే ఇస్తున్నారు. తమకు అవసరమైన విత్తనాలు సరఫరా చేయడం లేదని కేవలం రెండు బ్యాగులు మాత్రమే ఇస్తున్నారు అంట రైతుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా, పెద్ద సంఖ్యలో రైతులు తరలిరావడంతో గందరగోళం ఏర్పడింది. దీంతో పోలీసులు, రైతులకు మధ్య తోపులాట చోటుచేసుకున్నది. అన్నదాతలపై పోలీసులు లాఠీచార్జీ చేశారు. కాగా, జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. మెట్‌పల్లి వ్యవసాయ కార్యాలయం వద్ద జీలుగ, జనుము విత్తనాల కోసం రైతులు బారులు తీరారు. మూడు కేంద్రాల్లో రైతులకు వెయ్యి బస్తాల విత్తనాలు మాత్రమే పంపిణీ చేస్తున్నారు. మరో 2500 బస్తాల విత్తనాలు అవసరం ఉంటుందని తెలిపారు.



# బస్తీలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

- జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు పరిశుభ్రత పై అవగాహన సదస్సు
- మనం ఆరోగ్యంగా ఉండాలంటే మన బస్తి శుభ్రంగా ఉండాలి

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్‌పల్లి కంటోన్మెంట్:**

జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు పరిసరాల పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించడం జరిగిందని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ రామ్మి ఇంచార్జి అరుణ తెలిపారు. మంగళవారం నాడు ఓల్డ్ బోయిన్ పల్లి వార్డు 119వ డివిజన్ పరిధిలో గంగపుత్ర సంఘం ఏరియా లో ఉన్న గార్బేజ్ వల్లరెబుల్ ( జివిపి ) తొలగించి, వినూత్నంగా ఆలోచించి కాలనీలో ఉన్న ఆర్.పి అరుణ కొడుకు పుట్టిన రోజు సందర్భంగా, ఈ వేడుకలను జరపడం జరిగింది. బస్తీ కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన, ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి శానిటరీ సూపర్వైజర్ మనోహర్ రెడ్డి, జవాన్ లు, ఎస్.ఆర్.పి, ఎస్.ఎఫ్.ఎ లు, ఆర్పిలు, కాలనీ వాసులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల బతుకులతో ప్రభుత్వం చెలగాటం

- టిఏటియు ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:**



రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు పొద్దంతా ఆటో నడిపితే వచ్చే డబ్బులతో తన కుటుంబాన్ని పోషించాలని పొద్దున్నే మబ్బు లో లేచి సాయంత్రం వరకు ఆటో నడిపే ఆటో కార్మికుల బతుకులపై కాంగ్రెస్ ప్రభుత్వం కన్నెర్ర చేస్తూ ఆటో డ్రైవర్ల జీవితాలతో చెలగాటమాడుతుందని టిఏటియు ఆటో యూని యన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య మండిప డ్డారు నాచారంలో జరిగిన ఆటో డ్రైవర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్సు స్కీంతో ఆటో డ్రైవర్ల బతుకులు చిన్న భిన్నమై ఆటో ఫైనాన్స్ కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆటో డ్రైవర్ల సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వా నికి కనబడుట లేదని ఆయన మండిపడ్డారు ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యలు వెంటనే పరిష్కరం చాలి నెలకు 15000 రూపాయలు ప్రతి ఆటో డ్రైవర్ కు ఇచ్చి ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తు న ఉద్యమిస్తామని హెచ్చరించారు. జూన్ రెండో వారంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు.